రాయికోడ్ : తెలంగాణ తల్లీ విగ్రహం వద్ద మహాత్మాగాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామచంద్రాపురం: భారతీనగర్ మ్యాక్‌సాసైటీలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేతలు ఆదర్శ్‌రెడ్డి తదితరులు

రామచంద్రాపురం: జీహెచ్ఎంపీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, నేతలు

హామీలు విస్మరించిన కాంగ్రెస్

420 హామీలతో కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్కారు ఏర్పడి 420 రోజుల్లో 420 హామీలను అమలు చేయకుండా ప్రజలకు మసిపూసి మారేడుకాయను చేసిందని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గురువారం బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. బీఆర్ఎస్ శ్రేణులు గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందజేసి, మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, నమస్తేతెలంగాణ, జనవరి 30



గుమ్మడిదలలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు

సంగారెడ్డి కలెక్టరేట్ : జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

అందోల్: జోగిపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

హత్నూర : దౌల్తాబాద్‌లో గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వట్‌పల్లి : వట్‌పల్లిలో గాంధీ చిత్రాపటానికి నివాళులర్పించి, కాంగ్రెస్ హామీల పత్రాలను సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'ఇస్నాపూర్ గురుకులం' తనిఖీ చేసిన కలెక్టర్

పటాన్‌చెరు, జనవరి 30 : ఇస్నాపూర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ వల్లూరి క్రాంతి తనిఖీ చేశారు. బుధవారం రాత్రి అదనపు కలెక్టర్ మాధూరితో కలసి పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్‌లోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో బసచేసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో ఉన్న వసతులను, విద్యార్థులకు అందజేస్తున్న డైట్‌ను పరిశీలించారు. గురుకులం విద్యార్థులు రాత్రివేళల్లో వాయుకాలుష్యంతో బాధపడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అక్కడే ఉన్న ప్రిన్సిపాల్ తమ హాస్టల్ గ్రౌండ్ వాటర్ ఎరుపు, పసుపు రంగులో ఘాటైన వాసనలతో వస్తున్నాయని, వాటినే వాడుకుంటున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి పక్కన అదనపు కలెక్టర్ మాధూరి

స్పందించిన కలెక్టర్ విద్యార్థులకు సరిపోయే స్థాయిలో తాగునీరు సరఫరా చేస్తామని హామీనిచ్చారు. పటాన్‌చెరు తహసీల్దార్ రంగారావు, ఎంపీవో హరిశంకర్‌గౌడ్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరంబండలో చెత్త తొలిగింపు

అదనపు కలెక్టర్ ఆదేశాలతో హుటాహుటిన చెత్తను తొలిగించిన పంచాయతీ అధికారులు

పటాన్‌చెరు, జనవరి 30 : 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో గురువారం వచ్చిన కథనంపై జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ స్పందించారు. రామేశ్వరంబండలో భారీగా చెత్త కాల్చివేత కథనంపై స్పందించి తక్షణం ఆ చెత్తను తొలిగించాలని ఎంపీవో హరిశంకర్‌గౌడ్‌కు ఆదేశించారు. ఎంపీవో ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి జ్యోతి తక్షణం ట్రాక్టర్‌లతో చెత్తను యుద్ధప్రాతిపదికన తొలిగించారు. రామేశ్వరంబండ గ్రామ పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీ వెనుక ఉన్న భారీ జేసీబీ గుంతల పక్కన గ్రామంలో సేకరించిన చెత్తను, వీకర్‌సెక్షన్ కాలనీలో సేకరించిన చెత్తను పారవేసి తగులబెడుతున్నారు. తడిపొడి అని సేకరిస్తున్న చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను తగులబెడుతుండటంతో పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి ముప్పందని 'నమస్తే

ట్రాక్టర్‌తో చెత్తను తొలగిస్తున్న రామేశ్వరంబండ పంచాయతీ సిబ్బంది

తెలంగాణ' వెలుగులోకి తేవడంతో అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగారు. ట్రాక్టర్‌తో ఎత్తిన చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించారు. అధికారులు చెత్తను తొలిగించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

ఇక్రిసాట్‌లో అంతర్జాతీయ సదస్సు

పటాన్‌చెరులోని ఇక్రిసాట్‌లో పరిశోధకుల సమావేశం

పటాన్‌చెరు, జనవరి 30 : అంతర్జాతీయ మెట్టపంటల పరిశోధన సంస్థ ఇక్రిశాట్‌లో డ్రైల్యాండ్‌లో వ్యవసాయ విస్తరణపై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. బుధవారం ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్ ఆధ్వర్యంలో గ్లోబల్ డ్రై ల్యాండ్‌పై సదస్సును జరిపారు. ఇక్రిశాట్ ప్రతినిధులతో పాటు ఐసీఏఆర్, ఐసీఏఆర్‌డీఏ, సీఐఎంఎంవైటీలకు చెందిన ప్రతినిధులు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులోని ఇక్రిసాట్ పరిశోధక సంస్థకు వచ్చారు. ఆఫ్రికా, ఆస్ట్రేలియా వంటి 20 దేశాల ప్రతినిధులు తరలివచ్చారు. అగ్రికల్చరల్ రిసెర్చ్ సిస్టమ్స్ (ఎన్ఏఆర్ఎస్) నుంచి 60 మంది పరిశోధకులు, విత్తన సంస్థల నిపుణులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇక్రిసాట్ డైరెక్టర్ జనరల్ ఇంటీరిమ్ డాక్టర్ స్టాన్‌ఫార్డ్ బ్లేడ్ మాట్లాడుతూ డ్రైల్యాండ్ లో పంటల సాగులో చక్క టి పురోగతిని సాధించెందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్రిసాట్ తా త్కాలిక డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రీసెర్చ్, రెసిలెంట్ ఫార్మ్ అండ్ ఫుడ్ సిస్ట మ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎల్ జాట్ ప్యానల్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు. ప్యానలిస్ట్ ఎన్ఏఆర్ఎస్ ప్రతినిధి డాక్టర్ తార, సత్యవతి, డేవిడ్ కాలలే ఓకెలో, డాక్టర్ సూనుసీ మహ్మద్, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'తారా' విద్యార్థుల క్షేత్ర పర్యటన

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 30 : తారా ప్రభుత్వ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ సైన్స్ విభాగం విద్యార్థులు గురువారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ క్షేత్రస్థాయి పర్యటనకు వెళుతున్న విద్యార్థులకు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యతో పాటు ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించేందుకు క్షేత్ర పర్యటన ప్రధాన ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులు తమ చదువులతో పాటు పారిశ్రామికరణపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ నాగప్రసాద్, క్రిష్ణ, రమేశ్ విద్యార్థులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్తున్న విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కేవీ విద్యార్థుల క్షేత్ర సందర్శన

కంది, జనవరి 30 : మండల పరిధిలోని ఎద్దుమైలారం కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు పూర్వ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి సందర్శనకు తీసుకెళ్లారు. ప్రిన్సిపాల్ భారతిదేవి సమక్షంలో రెండు రోజుల పాటు భువనగిరిలోని వన్‌డే కిసాన్ అనే క్షేత్రానికి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. వ్యవసాయ పద్ధతులు, పూర్వం నీటిని బావి నుంచి తోడే విధానం, మోటబావి ఉపయోగం, కుండల తయారీ, రోలు రోకలి ఉపయోగం, వరి నాట్లు, పిడకల తయారీ, నీటి డ్యామ్‌ల పనితీరును తెలియజేశారు. అంతరించిపోతున్న పక్షులను వీక్షించారు. విద్యార్థులు ఉత్సాహంగా పూర్వ కాల పద్ధతులపై అవగాహన పెంచుకున్నట్లు తెలిపారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలలో సౌకర్యాలపై ఆరా

చౌటకూర్, జనవరి 30 : మండలంలోని బొమ్మారెడ్డిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఇన్‌చార్జి అధికారి అఖిలేశ్ రెడ్డి బుధవారం రాత్రి బస చేశారు. గడిచిన నాలుగైదు రోజులుగా వసతి గృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదంటూ వారు ఆందోళన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు ఆయన వసతి గృహానికి చేరుకుని విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉడికి, ఉడకని అన్నం వడ్డిస్తున్నారంటూ, నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, దీంతో పాటు వసతి గృహం వార్డెన్ శోభ అందుబాటులో ఉండటం లేదని వారు ఆరోపించారు. వసతి గృహంలో మరుగుదొడ్లు, తాగునీరు, ఆర్వో ప్లాంట్, కిటికీలు సక్రమంగా లేవంటూ ఫిర్యాదు చేశారు.

వసతి గృహంలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారి అఖిలేష్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నిజాంపేట్, జనవరి 30 : నిజాంపేట్ మండల పరిధిలోని ర్యాలమడుగు గ్రామానికి చెందిన రమేశ్ కుమారుడు ఇటీవల మృతిచెందాడు. గురువారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి, చిన్న మాణిక్ రెడ్డి,ఉపాధ్యాయులు శేఖర్, నాయకులు బంగారు రాజు, బైరి పోచయ్య, నేనావత్ రమేశ్, రాజు, వీర మని,అంబయ్య, గడ్డం సాయిలు, రాములు, భారతి, హన్మయ్య, లక్ష్మయ్య, పెంటయ్య, పలువురు ఉన్నారు.

మనూరులో..

మనూరు, జనవరి 30 : ఆలయ కమిటీ మాజీ చైర్మన్‌ను నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం పరామర్శించారు. మనూరు మండల పరిధిలోని బోరంచ నల్ల పోచమ్మ ఆలయ కమిటీ మాజీ

మృతుడి కుటుంబీకులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మహారెడ్డి భుపాల్‌రెడ్డి

చైర్మన్ శామయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల చికిత్స పొందాడు. ఆయన వెంట మండలాధ్యక్షుడు విఠల్‌రావు, నాయకులు పండరి, సునీల్, అశోక్, అంజనేయులు, ర జాక్, ప్రభాకర్, నర్సింహులు యాదవ్, ప్రశాంత్ సాగర్ ఉన్నారు.

సంగారెడ్డి కలెక్టరేట్ : గాంధీ వర్ధంతి సందర్భంగా మౌనం పాటించి నివాళులర్పిస్తున్న జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, అధికారులు

ఉద్యోగుల శుభాకాంక్షలు

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 30 : జిల్లా పరిశ్రమల శాఖలో విధులు చేపట్టిన టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీకి ఆ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం తన మాతృ సంస్థలో తిరిగి విధులు చేపట్టిన జావేద్ అలీని సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. టీఎన్‌జీవో కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, ట్రైజర్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశం, కార్యదర్శి యాదవరెడ్డి, సభ్యులు శివ రాజ్, వేణు, విజయ్, ప్రభాకర్ తదితరులు

టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు జావేద్ అలీని సన్మానిస్తున్న సంఘం నాయకులు

పాల్గొన్నారు.

వేతనాలు వెంటనే చెల్లించాలి

జహీరాబాద్, జనవరి 30 : ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి వెంటనే వేతనాలను చెల్లించాలని గురువారం మొగుడంపల్లి మండల అభివృద్ధి అధికారి మహేశ్‌కు మండల అధికారులు, సిబ్బంది కలిసి వినతి పత్రాలను అందజేశారు. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

రాయికోడ్‌లో..

రాయికోడ్, జనవరి 30 : ఉపాధి హామీ పథకం కింద పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి మూడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని ఉపాధిహామీ పథకం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాయికోడ్ ఎంపీడీవో షరీఫ్‌కు వినతి పత్రం అందజేశారు.

కొడకంచి జాతరకు వేళాయె..

- పది రోజులపాటు ఉత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాలు
- తరలి రానున్న ఐదు రాష్ట్రాల భక్తులు

జిన్నారం (బొల్లారం) జనవరి 30 : కంచి చూడకుంటే కొడకంచి చూడాలి అనే నానుడి నిజమే అన్నట్లుగా.. దక్షిణ కంచిగా ప్రసిద్ధి గాంచిన కొడకంచి శ్రీ ఆదినారాయణ స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. దాదాపు 996 సంవత్సరాల చారిత్రక నేపథ్యం కలిగిన అతి పురాతన ఆలయంగా ఆదినారాయణ స్వామి ఆలయాన్ని చెబుతారు. కొలిచిన భక్తులకు కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్నాడు. ఆలయ ట్రస్టీ, చైర్మన్ అల్లాని రామోజీరావు ఆధ్వర్యంలో ఏటా మాఘ మాసంలో ఆది నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. ఆలయంలో వెండి, బంగారు బల్లులు ప్రత్యేకంగా నిలుస్తాయి. ఈ బల్లులను తాకితే పాపాలు తొలగుతాయని భక్తులు నమ్ముతారు. శ్రీ ఆదినారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను ఏటా మాఘమాసంలో పది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారు. ఫిబ్రవరి ఒకటిన బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నా యి. బ్రహ్మోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారు. జాతరలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేకంగా సీసీ కెమెరాలు, ఫైర్ ఇంజన్ సిబ్బంది, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆలయ ట్రస్టీ చైర్మన్ అల్లాని రామోజీరావు తెలిపారు.

ఆలయం పక్కనే సువిశాలమైన కోనేరు

జీవితంపై విరక్తితో యువకుడి ఆత్మహత్య

గుమ్మడిదల, జనవరి 30 : మానసిక పరిస్థితి బాగా లేకపోవడంతో జీవితంపై విరక్తితో యువకుడు ఆత్మహత్య చేసుకున్నఘటన గుమ్మడిదలలో చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుమ్మడిదల గ్రామానికి చెందిన బెజుగామ రమేశ్ కుమారుడు బెజుగామ నరేశ్ (28) ఎంబీఏ చేశాడు. ఆరేండ్ల నుంచి ఆరోగ్య పరిస్థితి బాగలేదు. గురువా రం తండ్రి రమేశ్ కిరాణాదుకాణంలో ఉండగా కుమారుడు నరేశ్ ఇంటికి వెళ్లాడు. ఇంట్లో తల్లి, కుమారుడు ఉన్నారు. ఉదయం 11 గంటల సమయంలో తల్లి బయటకు వెళ్లి వచ్చే సరికి ఇంట్లో ఉన్న బెజుగామ నరేశ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొ డుకు కని పించక పోవడంతో తల్లి భర్త రమేశ్‌కు సమాచారం ఇచ్చింది. వెంటనే వచ్చిన రమేశ్ ఇంట్లో తలుపులు వేసుకుని ఉండడాన్ని గమనించి, తలుపులు పగల గొట్టి చూసేసరికి ఫ్యాన్‌కు వేళాడుతూ కనిపించాడు. వెంటనే నర్సాపూర్ సర్కారు దవఖానకు తరలించి వైద్యులతో పరీక్ష చేయగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పోలీసులకు వైద్య సేవలు అభినందనీయం

జహీరాబాద్, జనవరి 30 : పోలీసు కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు చేయడం అభినందనీయమని జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ్‌రావు అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణం సమీపంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో బాలాజీ, ప్రిన్స్ దవాఖాన ఆధ్వర్యంలో పోలీసులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, జహీరాబాద్ పట్టణ, రూరల్ సీఐలు శివలింగం, జక్కుల హనుమంతు, జహీరాబాద్ పట్టణ, రూరల్ ఎస్సై కాశీనాథ్, ప్రసాద్‌రావు, హద్నూర్, చిరాగ్‌పల్లి, ఝరాసంగం ఎస్సైలు చల్లరాజశేఖర్, రాజేందర్‌రెడ్డి, నరేశ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

బడంపేట ఆలయ ఆస్తుల వేలం

కోహీర్, జనవరి 30 : మండలంలోని బడంపేట రాచన్నస్వామి దేవాలయ ఆస్తులను ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 12.30 గంటలకు వేలం వేస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప గురువారం తెలిపారు. ఆలయావరణలో ఉన్న పూజ సామగ్రి దుకాణం నిర్వహణ కోసం లక్ష రూపాయల ధరావత్తు చెల్లించాలని సూచించారు. టెంట్ హౌజ్ సామగ్రి కోసం రూ. 50 వేలు, సర్వే నంబర్ 53లోని 10.36 ఎకరాల వ్యవసాయ భూమి మూడేండ్ల పాటు సాగు చేసుకునేందుకు రూ.50 వేలు ముందస్తుగా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కోహీర్ పట్టణంలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోహీర్, జనవరి 30 : కోహీర్ పట్టణంలోని బీదర్ బేస్ నుంచి రైల్వే గేట్ సమీపం వరకు రూ.1.10 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను గురువారం బీఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణానికి గతంలో నిధులను మంజూరు చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నికల కోడ్ రావడంతో పనులను నిలిపివేశామన్నారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇష్ఫికార్, మండల మాజీ అధ్యక్షుడు ఉమర్ అహ్మద్, షాహిద్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

జిన్నారం (బొల్లారం) జనవరి 30 : జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్‌కు చెందిన రామకృష్ణ (75) అనే వృద్ధుడు అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న సంఘ సేవకులు ఆనంద కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బాధ్యతల స్వీకరణ

జిన్నారం (బొల్లారం) జనవరి 30 : బొల్లారం మున్సిపల్ కమిషనర్‌గా మధుసూదన్ రెడ్డి, మండలంలో నూతనంగా ఏర్పడిన గడ్డపోతారం మున్సిపాలిటీ కొత్త కమిషనర్‌గా జైత్రం గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కోడ్ అమలు.. ఫ్లెక్సీలు, బ్యానర్లు, పోస్టర్లు తొలిగింపు

జిన్నారం (బొల్లారం) జనవరి 30 : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ ప్రకారం రాజకీయ పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, పోస్టర్లు ఉంచకూడదు. బొల్లారం మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన వివిధ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లను మున్సిపల్ కార్మికులు తొలిగించారు. మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

పాగాకు నియంత్రణపై అవగాహన

నిజాంపే, జనవరి 30 : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జాతీయ కుష్టువ్యాధి, పొగాకు నియంత్రణ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎంహెచ్‌వో విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈనెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు ప్రతి గ్రామంలో కుష్టువ్యాధిపై అవగాహన జరుపుకొంటున్నామని తెలిపారు. అనంతరం నిజాంపేట్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సుశీల, ఎఎన్ఎం పరశురామ్, నర్సింహులు సిబ్బంది ఉన్నారు.

కాలనీ అభివృద్ధిపై స్థానికుల హర్షం

జిన్నారం (బొల్లారం) జనవరి 30 : జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి గురువారం పర్యటించారు. వార్డులో సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మాజీ జడ్పీటీసీని స్థానికులు ఘనంగా సన్మానించారు. వార్డులో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంతోషం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని ఈ సందర్భంగా బాల్ రెడ్డి స్థానికులకు భరోసా కల్పించారు. మాజీ ఎంపీటీసీ రత్నం, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇంటర్ స్కూల్ టోర్నీలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

జిన్నారం (బొల్లారం) జనవరి 30 : స్ఫూర్త ఇంటర్ స్కూల్ బాస్కెట్‌బాల్ టోర్నీలో జిన్నారం గురుకుల పాఠశాల క్రీడాకారులు సత్తా చాటారు. గురువారం కూకట్‌పల్లి యూరో స్కూల్లో నిర్వహించిన అండర్ 14 విభాగంలో క్రీడాకారులు అద్భుతంగా రాణించారు. ఫైనల్‌లో హోరాహోరీగా తలపడి ద్వితీయ స్థానంలో నిలిచి రన్నరప్ ట్రోఫీ సాధించారు. టోర్నీ మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి. ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ అభినందించారు.